Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 23 గురువారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 120 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## సోయిలేని కాంగ్రెస్ పాలన

- రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి22 (తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు.

మిగతా 2లో




## ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ

- రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్‌ం

దావోస్,జనవరి22(తెలంగాణ వీణ): రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు.

మిగతా 2లో






## ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

### ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**సిద్దిపేట,జనవరి22(తెలంగాణ వీణ):**

దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.



మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకోం

### 60 లక్షలు మంది సైనికులు ఉన్నా పార్టీ బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడి చేసే దరిద్ర్యపు సంస్కృతి కాంగ్రెస్‌ది : కల్వకుంట్ల కవిత



2లో



ప్రయాగ్‌రాజ్‌లో యూపి కేబినేట్ భేటీ

గంగాస్నానంలో పాల్గొన్న 54మంది మంత్రులు

## కుంభమేళాలో స్నానం ఆచరించిన సీఎం యోగి

2లో

## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

### ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,జనవరి22(తెలంగాణ వీణ):**

ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు.

మిగతా 2లో



## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

### తన ఒక్కడి ఇంటిపైనే జరగడంలేదన్న దిల్‌రాజు

**హైదరాబాద్,జనవరి22(తెలంగాణ వీణ):**

నగరంలోని పలువురు సినీ ప్రముఖుల ఇళ్లపై జరుగుతున్న ఆదాయ పన్నుశాఖ దాడులపై నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడం లేదని అన్నారు. ఇండస్ట్రీ మొత్తం మీద ఐటీ సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

మిగతా 2లో.

మొదటిపేజీ తరువాయి

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాకు అభివాదం చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు. రెండో రోజు కూడా సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దిల్ రాజు నివాసాలు, కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు జరుగు తున్నాయి. నిర్మాణ సంస్థల ఆదాయం, పన్ను చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఐటీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 55 బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. సంక్రాంతికి భారీ బ్జడెట్‌తో సినిమాలు తెరకెక్కించిన నేపథ్యంలో దిల్ రాజు నివాసంలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాల నిర్మాణానికి భారీగా వెచ్చించినట్లు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల కలెక్షన్ల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకొంది.

మొదటిపేజీ తరువాయి

# బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకోం

**నల్లగొండ,జనవరి22(తెలంగాణ వీణ):**

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. 60 లక్షల మంది సైనికులు ఉన్న కుటుంబం తమ బీఆర్‌ఎస్ పార్టీ అని, తమ పార్టీ కార్యాలయాలపై, ఇళ్లపై దాడులుకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తమ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా.. జాగ్రత్తగా ఉండండి, ఇంకోసారి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి చూసినా పార్టీ కార్యకర్తలు ఊరుకోరు అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రౌడీ మూకలతో ఇతరుల పార్టీ కార్యాలయాలపై దాడి చేసే దరిద్రపు సంస్కృతి తమది కాదని చెప్పారు. మూసీ మురికిమయం కావడానికి కారకులు ఎవరో ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలని కవిత చెప్పారు. రాష్ట్రాన్ని 60ఏళ్లు పాలించిన పారిశ్రామిక వ్యర్థాలు మూసీలో కలుస్తుంటే కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న కొండపోచమ్మ సాగర్ ను వదిలేసి దూరంగా ఉన్న మల్లన్న సాగర్ నుంచి మూసీ – గోదావరి అనుసంధానం చేస్తామని ప్రభుత్వం అనడం సరికాదన్నారు. మూసీని కాంగ్రెస్ నాయకులు ఏటీఎంగా మార్చుకోవాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. కాంట్రాక్టర్ల కోసమే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోందన్నారు. అందులో భాగంగానే అనుసంధాన ప్రాజెక్టు వ్యయాన్ని రూ.7,500 కోట్లకు పెంచారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కొండపోచమ్మ నుంచి మూసీ అనుసంధానం చేసే ఆస్కారం ఉన్నప్పటికీ ఈ కొత్త ప్రాజెక్టు ఎందుకని అడిగారు. ఈ విషయంపై నల్లగొండ జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీలో మురుగునీటి శుద్ధి కోసం 31 ఎస్టీపీలను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్న కవిత.. మూసీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అప్పట్లోనే ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేసుకున్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపైకి ఇళ్లపైకి బుల్డోజర్లను పంపి, కూల్చివేస్తోందని కవిత ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు అయ్యే వ్యయాన్ని మొదట్లో రూ.50 వేల కోట్లు అని, ఆ తర్వాత రూ. 1లక్ష కోట్లు, మరోసారి లక్షన్నర కోట్లు అని సీఎం చెబుతూ.. మూసీని ఏటీఎంగా మార్చుకొని ఆ డబ్బును ఢిల్లీకి పంపించే ప్రణాళిక చేస్తున్నారని చెప్పారు. మరోపక్క యాదాద్రిలో కేసీఆర్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలన్న కవిత.. యాదాద్రి వైభవాన్ని ప్రభుత్వం కాపాడాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని, అందులో భాగంగానే మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి తాగునీరు సరఫరా చేశారని చెప్పారు. ఫ్లోరైడ్ ని నిర్మూలించిన ఘనత కేసీఆర్ దేనని, ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క వాటర్ ప్లాంట్ పెట్టిన పాపాన కూడా పోలేదని ఆరోపించారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

## రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు

## ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా

## తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,జనవరి22(తెలంగాణ వీణ):**

తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్



తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్ను బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కుంభమేళాలో స్నానం ఆచరించిన సీఎం యోగి

**ప్రయాగ్‌రాజ్,జనవరి22(తెలంగాణ వీణ):**

కుంభమేళాలో ఆసక్తికరమైన సన్నివేశం అందరిని ఆకట్టుకుంది. యూపీ కేబినెట్ మొత్తం ఒకేసారి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించింది. సీఎం యోగితో పాటు డిప్యూటీ సీఎం బ్రిజేష్ పాఠక్ , కేశవ్‌ప్రసాద్ మౌర్య , ఇతర మంత్రులు గంగానదిలో స్నాన్నం చేశారు. 54 మంది మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గంగానదికి హారతి ఇచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ కేబినెట్ కీలక భేటీ జరిగింది, ఇందులో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గం మొత్తం మహాకుంభానికి వెళ్లి సంగం బ్యాంకుల్లో స్నానం చేసింది. తన మంత్రులతో కలిసి ప్రయాగ్‌రాజ్‌లోని వలస పక్షులకు ముఖ్యమంత్రి యోగి ఆహారం ఇచ్చారు . ప్రయాగ్‌రాజ్–చిత్రకూట్ అభివృద్ధి ప్రాంతంతో పాటు వారణాసిలో కూడా నీతి ఆయోగ్ సహాయంతో అభివృద్ధి చేస్తామని సీఎం యోగి చెప్పారు.ప్రయాగ్‌రాజ్‌లో యోగి కేబినెట్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గంగానదిపై ఆరు లేన్ల వంతెన నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రయాగ్‌రాజ్–చిత్రకూట్ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రయాగ్‌రాజ్ పరిసర ప్రాంతాలకు స్థిరమైన అభివృద్ధిని సృష్టించడానికి రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సిఎం యోగి తెలిపారు. గంగా ఎక్స్‌ప్రెస్ వే దాని మౌలిక సదుపాయాల కోసం విస్తరించడం జరుగుతుందన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్ వే ప్రయాగ్‌రాజ్ నుండి మిర్జాపూర్ మీదుగా భాదోహికి కాశీ, చందౌలీ మీదుగా కలుపుతుంది. ఘాజీపూర్ వద్ద పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేకి కలుపుతుంది. వారణాసి ,చందౌలీ నుండి ఈ గంగా ఎక్స్‌ప్రెస్ వే సోన్‌భద్రను జాతీయ రహదారికి కలుపుతుంది. ప్రయాగ్‌రాజ్, వారణాసి , ఆగ్రా మునిసిపల్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా ఆరు జిల్లాలను కలిపే ఈ రహదారి అభివృద్ధిలో పాలు పంచుకుంటున్నట్లు సీఎం తెలిపారు. గత వారం రోజుల్లో 9.25 కోట్ల మంది భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సీఎం యోగి తెలిపారు. ప్రయాగ్‌రాజ్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగ్‌రాజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం బాండ్లను జారీ చేస్తుంది. ఏకంగా కేజీఎంయూ కేంద్రాన్ని మెడికల్ కాలేజీగా ఏర్పాటు చేయాలని యూపీ కేబినెట్ నిర్ణయించింది. మూడు జిల్లాలు, హత్రాస్, కాస్గంజ్, బాగ్‌పత్‌లలో మూడు కొత్త వైద్య కళాశాలలు స్థాపనకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే 62 ఐటీఐలు, 5 ఇన్నోవేషన్, ఇన్వెన్షన్, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. తొలిసారిగా కేబినెట్ అంతా మహాకుంభ్‌కు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన విధానాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రయాగ్‌రాజ్‌కు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. ఉత్తరప్రదేశ్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ అండ్ ఎంఎ÷–లాయ్‌మెంట్ పాలసీ 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది పునరుద్ధరించడంతో పాటు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు కొత్త ప్రోత్సాహకాలను సీఎం యోగి ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

# ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ

రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్టానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్టిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం.ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి.హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్టీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సోయిలేని కాంగ్రెస్ పాలన

బీఆర్‌ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటన

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**అమరావతి,జనవరి22(తెలంగాణ వీణ):**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి నేతృత్వంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఘటనపై ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.జనవరి 8న తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు భక్తులు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా పరిగణించారు. ఘటన జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఘటన జరిగిన తీరుపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు.. న్యాయ విచారణకు ఆదేశిస్తామని ప్రకటించారు. ఈ మేరకు తాజాగా జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## టీ ఎస్ విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ కలిసి ఓయూ డైరీ అందజేసిన తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహా..

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ ని వారి ఆఫీసులో కలిసి పలు విద్యారంగ, యూనివర్సిటీల సమస్యలను చర్చించి తదనంతరం ఉస్మానియా యూనివర్సిటీ డైరీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా డా. చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు , తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేయడం కోసం కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. కలిసిన వారిలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహా , ఎం ఎస్ ఎఫ్ సీనియర్ విద్యార్థి నాయకుడు నకేరేకంటి నాగరాజు మాదిగ ఉన్నారు.



## రైలు ప్రమాదంలో మరణించిన మౌనిక కుటుంబానికి ఆర్థిక సాయం

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుపతి మౌనిక రైలు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి అంత్యక్రియ నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రెండు రోజుల క్రితం రైలు ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన తిరుపతి మౌనిక అంత్యక్రియల కోసం 5000 రూపాయలు పరంజ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్ధిరాములు, లక్ష్మణ్,వెంకటి, నర్సింలు, రవి, అంతు కిష్టయ్య కాలనీవాసులు,బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.






## తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ యోగితా రాణి కలిసి వినతి పత్రం అందజేసిన ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల తరపున దీర్ఘకాలికంగా అపరిష్కృత%శీ%గా ఉన్నటువంటి సమస్యలపై అనగా ఉస్మానియా యూనివర్సిటీలో గత 20 నుంచి 30 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రేగులర్ లేదా మినిమం టైంస్కేల్ ను వర్తింపచేయాల్సిందిగా అని మేము తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ యోగితా రాణి ని కలవడం జరిగింది, ఉద్యోగుల పక్షాన ఉద్యోగులకు సంబంధించినటువంటి ఉద్యోగ భద్రత అయినటువంటి రెగ్యులర్ లేదా సమానమైనటువంటి మినిమం టైం స్కేల్ ని వర్తింప చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఉద్యోగుల పక్షాన వినతిపత్రం సమర్పించారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అయినటువంటి ఎనుమల రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది దానికి బదులుగా వచ్చినటువంటి రిప్లై ని జతపరుస్తూ ఈరోజు ప్రిన్సిపల్ సెక్రెటరీని కలవడం జరిగింది ఇందులో పాల్గొన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ తరపున రెప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. పాల్గొన్నటువంటి వారు తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల లిజాక్ చైర్మన్ సూర్యచందర్ ,అధ్యక్షులు కట్ట వెంకటేష్, జనరల్ సెక్రెటరీ అరుణ్ కుమార్ మరియు తక్కల చైతన్, కన్వీనర్ శ్రీ చేర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్న తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండల కేంద్రానికి చెందిన, ఎరుకల శ్రీనివాస్, కుమారుడు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో సిద్ధిరాం రెడ్డి, సోమ వెంకటేష , పుర్ర ఆగం, ఎర్ర యాదగిరి, బక్క దశరథ, జనరల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు,




## గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి సన్నత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాజీ మంత్రి సన్నత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం రాష్ట్ర క్యాలెండర్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి వీరి రామచంద్ర యాదవుల అధ్యక్షతన ఆవిష్కరణతెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ ల ఆధ్వర్యంలో ఈరోజు మాజీ మంత్రి సన్నత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించలని వినతి పత్రం ఇస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న వెంకట్ ఇజ్జగిరి మధుకర్ రాజేష్ నాయకులు పాల్గొన్నారు.



## ఓయూ భూములను పరిరక్షించాలని.. ఏబీవీపీ..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూ భూముల కబ్జాల పైన ఎప్పుడు వెళ్లిన అందుబాటులో లేని ఉస్మానియా యూనివర్సిటీ ఎస్టేట్ సెల్ డైరెక్టర్ కుర్చీకి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు



## విపంచి ఫౌండేషన్ ఆద్వర్యం లో అట్లాసు పుస్తకాల పంపిణీ..

### పేద విద్యార్థుల అభ్యున్నతి కోసమే విపంచి ఫౌండేషన్

### అనుముల శ్రీనివాస్ , విపంచి ఫౌండేషన్ చైర్మన్

**తెలంగాణవీణ, నల్గొండ**

మండలం లోని ఇంద్రపాల నగరం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో వెలకుర్తి పుల్లయ్య చారి కనకమ్మ దంపతులు వెలకుర్తి నారాయణ చారి వెలకుర్తి పరుషయ్య చారి అనుముల అంతయ్య ల జ్ఞాపకార్థం వారి కుమారులు వెలకూర్తి కుమార చారి ,నర్సింహా చారి సువర్ణా చారి చంద్రశేఖర చారి ,అనుముల శ్రీనివాస్ లు సంయుక్తంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు రాయల్ అట్లాసు పుస్తకాలను అందచేశారు .ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం కోసం దాతల సహకారం తీసుకోవాలని ,అదే విదంగా విపంచి ఫౌండేషన్ ఎల్లప్పుడు సహకారం అందిస్తుందని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిదంగా హెడ్మాస్టర్ కోటగిరి శేఖర్ సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ విపంచి ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహకరించడం అభినందనీయమని భవిష్యత్తు లో మరింత సహకారం అందించాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో వెలకుర్తి కుటుంబ సభ్యులు కుమార చారి ,నర్సింహా చారి ,చంద్రశేఖర చారి ఉపాధ్యాయులు పుట్ట సైదులు ,శ్రీనివాస్ రెడ్డి ,వేణు,అశోక్,ఆల్వాల్ రెడ్డి నిర్మల,లింగాచారి పెంటయ్య ,లక్ష్మి ప్రసన్న గీత ,మణి,ఫౌండేషన్ కొ అర్డినేటర్ –బురుగు గోపి తదితరులు పాల్గొన్నారు.





## రైలు ప్రమాదంలో మరణించిన మౌనిక కుటుంబానికి ఆర్థిక సాయం

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుపతి మౌనిక రైలు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి అంత్యక్రియ నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రెండు రోజుల క్రితం రైలు ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన తిరుపతి మౌనిక అంత్యక్రియల కోసం 5000 రూపాయలు పరంజ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్ధిరాములు, లక్ష్మణ్,వెంకటి, నర్సింలు, రవి, అంతు కిష్టయ్య కాలనీవాసులు,బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.





# నదులు పుష్కరాలు

## నదులకీ పుష్కరుడికీ మధ్య ఉన్న బంధం ఏమిటి

**తెలంగాణవీణ, హైదరాబాద్**

పోషయతీతి పుష్కరం.. పుష్కరం అనగా పోషించేది అని అర్థం. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్యప్రదమని హిందువుల విశ్వాసం. నీరు నారాయణ స్వరూపం కనుక ఆయన స్పర్శచే పాపాలు పటాపంచలు అవుతాయని విశ్వసిస్తారు. నీటికి దాహార్తిని తీర్చడం, శుభ్రపరచడం అనే బాహ్య శక్తులతో పాటూ, మేధ్యం, మార్జనం అనే ఆంతరంగిక శక్తులు ఉన్నాయని వేదం వివరిస్తుంది.

మేధ్యం అంటే నదిలో మూడుసార్లు మునక వేస్తే, తెలిసీ తెలియక చేసే పాపాలు పోతాయి.

మార్జన అంటే నీటిని చల్లుకోవడం.. అంటే సంప్రోక్షణ చేయడం. దీని వలన ద్రవ్య శుద్ధి జరుగుతుందని పురాణాల వర్ణన.

ప్రతి పన్నెండు సంవత్సరాలకు భారతదేశములోని 12 ఒకసారి, ముఖ్యమైన నదులకు 'పుష్కరాలు' వస్తాయి. బృహస్పతి (గురు గ్రహం) సంవత్సరానికి ఒక్కో రాశి చొప్పున తిరుగుతుంది. బృహస్పతి ఏ రాశిలో ప్రవేశిస్తే ఆ నదికి పుష్కరాలు వస్తాయన్నమాట.

గంగా నది మేష రాశి
రేవా నది (నర్మద) ఋ- వృషభ రాశి
సరస్వతీ నది ౧- మిథున రాశి
యమునా నది కర్కాటక రాశి
గోదావరి నది సింహ రాశి
కృష్ణా నది కన్యా రాశి
కావేరీ నది తులా రాశి
భీమా నది వృశ్చిక రాశి
పుష్కరవాహిని/రాధ్యసాగ నది
ధనుర్ రాశి
తుంగభద్ర నది మకర రాశి
సింధు నది కుంభ రాశి
ప్రాణహిత నది మీన రాశి

బృహస్పతి ఆ రాశిలో ఉన్నంతకాలము ఆ నది పుష్కరములో ఉన్నట్టే. పుష్కర కాలము సాధారణంగా ఒక సంవత్సరము పాటు ఉంటుంది. పుష్కర కాలములోని మొదటి పన్నెండు రోజులను ఆది పుష్కరము అని, చివరి పన్నెండు రోజులను అంత్య పుష్కరము అని వ్యవహరిస్తారు. ఈ మొదటి, చివరి పన్నెండు రోజులు మరింత శక్తివంతమైనవి.

అసలు ఎవరు ఈ పుష్కరుడు...

పూర్వం తుందిలుడనే గంధర్వుడు ఉండేవాడు. ఆయన తన తపస్సుతో పరమేశ్వరుణ్ణి సాక్షాత్కరింపచేసుకోగా, పరమాత్మ వరం కోరుకోమన్నాడు. అప్పుడు తుందిల మహర్షి నీలో నన్ను లీనం చేసుకో అని వరం కోరుకోగా %వం% పరమేశ్వరుడు తన అష్టమూర్తులలో ఒకటైన జలంలో తుందిలుడిని లీనం చేసుకున్నాడు. ఈ విధంగా జలాధిపత్యాన్ని పొందిన తుందిల మహర్షి మూడున్నర కోట్ల తీర్థాలకూ ఆధిపత్యం పొంది పుష్కరుడు అయ్యాడు.

సృష్టి మనుగడకు నీరే ఆధారం. కానీ జల సంపత్తి అంతా తుందిల మహర్షి ఆధీనంలో ఉండిపోవడంతో ఆ సృష్టి కర్త అయిన బ్రహ్మ శివుడిని ప్రార్థించి, పుష్కరుడిని తన కమండలంలోకి ఆవాహన చేసుకున్నాడు. ఇదిలా ఉండగా బృహస్పతి (గురు గ్రహం) లోకాన్ని కాపాడడం కోసం తనకు పుష్కర స్పర్శ కావాలనుకున్నాడు. అందుకోసం జలాన్ని ఇవ్వాల్సిందిగా బ్రహ్మదేవుడిని అర్థించాడు. కానీ పుష్కరుడు బ్రహ్మ కమండలాన్ని వదిలి వెళ్ళనని అన్నాడు. అప్పుడు బ్రహ్మ, బృహస్పతి, పుష్కరుడు ముగ్గురు కలిసి ఒక ఒప్పందానికి వచ్చారు.మేషాది రాశుల్లో బృహస్పతి ప్రవేశించినప్పుడు మొదటి మరియు చివరి పన్నెండు రోజులూ పూర్తిగాను, మిగిలిన సంవత్సరం అంతా మధ్యాహ్న కాలంలో రెండు ముహూర్తాల కాలం పాటు పుష్కరుడు ఆ నదీ జలాల్లో ఉండేలాగా ఒప్పదం.

పుష్కర సమయంలో బ్రహ్మాది దేవతలతో పాటు ముక్కోటి దేవతలు, పితృదేవతలు కూడా నదీజలంలో ఆవాహన అయ్యి ఉంటారు. అందుకే పుష్కర జలానికి అంత ప్రాముఖ్యత కలిగింది. శాస్త్రీయంగా కూడా పుష్కర జలానికి అమోఘమైన శక్తి ఉందని శాస్త్రవేత్తలు నిరూపించారు.

పుష్కర స్నానం ఎలా చెయ్యాలి...

### పుష్కర స్నానానికి నదిలో దిగేముందు చెప్పవలసిన శ్లోకం:

పిప్పలాద సముత్పన్నే కృత్యే లోక భయంకరీ

మృత్తికాం తే మయాదత్తం ఆహారార్థం ప్రకల్పయా

స్త్రీలయితే 'మృత్తికాం' అని ఉన్న చోట 'హరిద్రాం' అని చదువుకోవాలి)

ముందుగా, ఈ శ్లోకం చదువుతూ గట్టు మీద ఉన్న మట్టిని (స్త్రీలయితే మట్టికి బదులు పసుపు, కుంకుమ) కొద్ది కొద్దిగా మూడు సార్లు నదిలో వేసి, ఆ తరువాతనే నదిలోకి దిగాలని శాస్త్ర వచనం. లేదంటే పుష్కర స్నాన ఫలం దక్కదట. దీని వెనుక ఒక పురాణ గాథ ఉన్నది...

పిప్పలాదుడు కౌశిక మహర్షి కుమారుడు. కౌశికుడు తన కుమారుడిని పోషించలేక ఒక రోజు అడవిలో వదిలేసి వెళ్లిపోతాడు. తల్లిదండ్రుల ప్రేమకి దూరమైన పిల్లవాడు అక్కడి రావిచెట్టు నీడలో తలదాచుకుంటూ, ఆ చెట్టు పండ్లు తింటూ, అక్కడికి దగ్గరలో గల చెరువులోని నీళ్లు తాగుతూ కాలం గడపసాగాడు. ఆ పిల్లవాడి పరిస్థితిని చూసి, చలించి పోయిన నారద మహర్షి 'ఓం నమో భగవతే

పిప్పలాదుడు కౌశిక మహర్షి కుమారుడు. కౌశికుడు తన కుమారుడిని పోషించలేక ఒక రోజు అడవిలో వదిలేసి వెళ్లిపోతాడు. తల్లిదండ్రుల ప్రేమకి దూరమైన పిల్లవాడు అక్కడి రావిచెట్టు నీడలో తలదాచుకుంటూ, ఆ చెట్టు పండ్లు తింటూ, అక్కడికి దగ్గరలో గల చెరువులోని నీళ్లు తాగుతూ కాలం గడపసాగాడు. ఆ పిల్లవాడి పరిస్థితిని చూసి, చలించి పోయిన నారద మహర్షి 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనే ద్వాదశాక్షర మంత్రాన్ని ఉపదేశించి, ఆ నామం నీ జీవితానికి వెలుగును చూపిస్తుందని చెప్పి వెళ్లిపోతాడు. పిప్పలాదుడు అనుక్షణం మంత్రాన్ని జపిస్తూ మహర్షిగా మారిపోతాడు.

ఆ తరువాత పిప్పలాదుడిని కలిసిన నారద మహర్షి అతను సాధించిన తపోశక్తికి అభినందిస్తాడు. పిప్పలాదుడు బాల్యంలో తాను కష్టాలు పడటానికి కారణమేమిటని నారద మహర్షిని అడగగా శనిదేవుడే అందుకు కారణమని చెప్పడంతో, మహర్షి ఆగ్రహావేశాలతో శనిదేవుడిని గ్రహమండలం నుంచి కిందకి లాగి బాల్యదశలో ఎవరినీ పీడించవద్దని హెచ్చరిస్తాడు. ఇంతలో దేవతలంతా అక్కడికి చేరుకొని పిప్పలాదుడికి నచ్చజెప్పగా, శాంతించి, శనిదేవుడిని తిరిగి గ్రహ మండలంలో ప్రవేశపెడతాడు. అందుకు సంతోషించిన బ్రహ్మ దేవుడు శనివారంతరువాత పిప్పలాద మహర్షి యజ్ఞం చేయగా, ఆ యజ్ఞ కుండం లోంచి కృత్య అనే రాక్షస భూతం ఉద్భవించింది. ఆ వెంటనే ఆకలి అంటూ అక్కడ ఉన్న దేవతలని, మునులని తినబోగా, వెంటనే పరమ శివుడు కల్పించుకుని, నిన్ను తలచుకోకుండా స్నానం చేసేవారి పుణ్యఫలంతో నీ ఆకలి తీర్చుకో అని ఆజ్ఞాపించాడట. అందుకే పుణ్య నదీ స్నానాలు ఆచరించేటప్పుడు తప్పనిసరిగా ఈ శ్లోకం చెప్పుకున్న తరువాతనే స్నానం చెయ్యాలి.

ముందుగా ఇంటి వద్ద స్నానం చేసి మాత్రమే పుష్కర స్నానానికి వెళ్ళాలి. సభక్తికంగా మూడు మునకలు వేసినా సరిపోతుంది. కానీ సబ్బులు, షాంపూలతో మాత్రం నదీ స్నానం చెయ్యకూడదు.

పుష్కరాల సమయంలో...

సూర్యోదయానికి పూర్వం చేసే స్నానం వలన.. వెయ్యి గోదానాలు చేసినంత పుణ్యం పిండ ప్రదానం వలన... అశ్వమేధ యాగ ఫలము మధ్యాహ్న సమయంలో చేసే స్నానం వలన వాజపేయ యాగం చేసిన ఫలితము లభిస్తుందని శాస్త్ర వచనం.

### దానాలు:

పుష్కర స్నానానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో, దానాలకి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నది. పుష్కర 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో దానానికి ప్రసిద్ధి.

మొదటి రోజు: భూ దానం, ధాన్య దానం, సువర్ణ దానం, రజత దానం, అన్న దానం

రెండవ రోజు: రత్న దానం, గో దానం, లవణ దానం, వస్త్ర దానం

మూడవ రోజు: గుడ (బెల్లం), అశ్వశాఖ, ఫల దానం (పండ్లు)

నాలుగవ రోజు: పాలు, తేనె, నెయ్యి, నూనె

ఐదవ రోజు: ఎద్దులు, ఎద్దుల బండి, నాగలి వంటి వ్యవసాయ పనిముట్లు

ఆరవ రోజు: ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం

ఏడవ రోజు: గృహ దానం, మంచం, కుర్చీ, పీట లాంటి గృహోపకరణ వస్తువులు

ఎనిమిదవ రోజు: చందనం, కంద మూలాలు, పుష్ప మాలలు

తొమ్మిదవ రోజు: కంబళ్ళు, దుప్పట్లు, పిండ దానం, దాసీ దానం

పదవ రోజు: శాకం (కూరగాయలు) దానం, సాలగ్రామ దానం, పుస్తక దానం

పదకొండవ రోజు: గజ దానం

పన్నెండవ రోజు: నువ్వుల దానం

### పిండ ప్రదానాది కార్యక్రమాలు:

పుష్కర తీర్థంలో పిండ ప్రదానం చేస్తే, సమస్త నదీ తీరాల్లో పిండ ప్రదానం చేసినట్లే.. అందుకే స్నానాలతో పాటుగా పిండ ప్రదానానికి కూడా పుష్కర తీరం ప్రాధాన్యత సంతరించుకుంది. పైగా సూర్యోదయానికి పూర్వం చేసే పిండ ప్రదానం వలన అశ్వమేధ యాగం చేసిన ఫలితం కూడా మన ఖాతాలో వేసుకున్నట్లే. మొదటి రోజున హిరణ్య శ్రాద్ధం, తొమ్మిదవ రోజున అన్న శ్రాద్ధం, పన్నెండవ రోజున ఆమ శ్రాద్ధం చేయడం మంచిదని శాస్త్ర వచనం. సూర్యాస్తమయ వేళలో మాత్రం పుష్కర తీర్థంలో ఎలాంటి క్రతువులు నిర్వహించరాదు

### పిండ ప్రదానాది కార్యక్రమాలు:

పుష్కర తీర్థంలో పిండ ప్రదానం చేస్తే, సమస్త నదీ తీరాల్లో పిండ ప్రదానం చేసినట్లే.. అందుకే స్నానాలతో పాటుగా పిండ ప్రదానానికి కూడా పుష్కర తీరం ప్రాధాన్యత సంతరించుకుంది. పైగా సూర్యోదయానికి పూర్వం చేసే పిండ ప్రదానం వలన అశ్వమేధ యాగం చేసిన ఫలితం కూడా మన ఖాతాలో వేసుకున్నట్లే. మొదటి రోజున హిరణ్య శ్రాద్ధం, తొమ్మిదవ రోజున అన్న శ్రాద్ధం, పన్నెండవ రోజున ఆమ శ్రాద్ధం చేయడం మంచిదని శాస్త్ర వచనం. సూర్యాస్తమయ వేళలో మాత్రం పుష్కర తీర్థంలో ఎలాంటి క్రతువులు నిర్వహించరాదు.

తీర్థ స్నానం ఉత్తమం. దానికంటే నదీ స్నానం ఉత్తమం. దానికంటే పుష్కర సమయ నదీస్నానం ఉత్తమోత్తమం. తైత్తరీయ ఉపనిషత్తు ప్రకారం, బ్రహ్మము నుండి ఆకాశం, ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి జలం, జలంనుండి భూమి, భూమి నుండి ఔషధులు, ఔషధుల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు ఉద్భవించాయి.

నదీ జలాలను సేవిస్తే పాప ప్రక్షాళన జరుగుతుందని నదీ జలాలలో స్నానమాచరిస్తే మాంద్యం, అలసత్వం మొదలైన శారీరక రుగ్మతలు నశిస్తాయని తైత్తరీయ ఉపనిషత్తు వివరిస్తుంది. పుష్కర స్నానం వలన మోక్షప్రాప్తి కలుగుతుందని బ్రహ్మాండ పురాణం వర్ణిస్తుంది. ఇలాంటి మహత్తు ఉన్నందుకే పుష్కర స్నానానికి అంత ప్రాధాన్యత.



దక్షిణామూర్తి జ్యోతిష్యాలయం
బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు
జ్యోతిష్య వాస్తు పురోహిత
పంచాంగ సిద్ధాంతి
9666075431

# ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

## బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

**న్యూఢిల్లీ,జనవరి22(తెలంగాణ వీణ):**

ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ



వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి.

# ఉర్సు ఉత్సవాల్లో జగ్గారెడ్డి

**హైదరాబాద్ తెలంగాణ వీణా**

సంగారెడ్డి లోని ఫతేఖాన్ దర్గా 140 ఉర్సు ఉత్సవల్లొ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు! నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ద సభ్యులు ఉర్సు సందర్భంగా ప్రజలకు కావలసిన ఏర్పాట్లు చేసినందుకు జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దర్గా కమిటీ తరవాత ఖవాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతిసంవత్సరం లాగే ఈ సారి కూడా ఇక్కడ ఉర్సు కు వొచ్చానని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు సమద్ మరియు సభ్యులు కౌన్సిలర్ షఫీ,కూన సంతోష్, మసూద్,మొయిద్, పర్వేజ్,రహ్మత్, తహెర్ పాషా, అమెర్, తదితరులు పాల్గొన్నారు.





# ఢిల్లీలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం

**హైదరాబాద్ తెలంగాణ వీణా**

ఢిల్లీ ఎన్నికలలో భాగంగా కల్కాజి విధానసభ క్షేత్ర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేషనల్ అధ్యక్షులు అల్కా లంబ విజయాన్ని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి అల్కలాంబ కి చేతి గుర్తుపైన ఓటు వేయాలని నియోజకవర్గం గ్రేటర్ కమ్యూనిటీలో ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజల నుండి ఎక్కువ స్పందన అల్కల అమ్మగారికి ఉన్నదని. కర్ణాటక రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన విధంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రాజనోళ్ల రాజు లక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగన్న గారి సుగుణ నిర్మల రెడ్డి అంజలి యాదవ్ నాయిని రజిత సంతోష దుబ్బ రూప క్వాలిటీ రఫియా బేగం ఎస్కే జాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కీలక భూమిక పోషించాలి.

**తెలంగాణా వీణ హైదరాబాద్**

రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాలని యువజనా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీ సురభి ద్వివేది సయ్యద్ ఖలీద్ లు అన్నారు.నేటి యువకులు రాజకీయంగా అర్థికంగ ఎదగాలన్నారు.

**జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందినటువంటి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూప్రతి ఒక్కరు యువజన కాంగ్రెస్ భలోపేతానికి కృషి చేయాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రం లో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మరియు ఇతర ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాలని సూచించారు. అనంతరం త్వరలోనే యువజన కాంగ్రెస్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణ మరియు ప్రోటోకాల్ పాటించాలని కోరారు.నేటి యువకులు రాజకీయంగా ఎదగాలి అంటే వివిధ అంశాలపై తమ వాయిస్ ని ప్రజలకు వినిపించాలని యంగ్ ఇండియా కె బోల్ సీజన్ -5 గొప్ప అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు స్వదినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు రాష్ట్ర కార్యదర్శిలు మరియు జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా అత్తాపూర్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

అత్తాపూర్ లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ 2024-25 వార్షిక దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంది. 'సినీమ్యాజిక్- ఎ జర్నీ త్రూ టైమ్' అనే థీమ్ తో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు యుగయుగాల బాలీవుడ్ నృత్యాల మాయాజాలాన్ని తిరిగి సృష్టించిన సినిమా అనుభూతిని అందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.ప్రతి దశాబ్దంలోని ప్రముఖ చలనచిత్రాల నుంచి తీసిన స్నిప్పెట్‌లను విద్యార్థులు సులభంగా అమలు చేయడం ఈ కార్యక్రమ ముఖ్యాంశం. విద్యార్థులు వారి ద్రవ కదలికలతో, అన్ని దరువులకు నృత్యం చేస్తూ, ప్రేక్షకులను బిగ్గరగా ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భాజపా నాయకులు తూకాల శ్రీనివాస్ రెడ్డి ల్ లోప్ హాజరయ్యారు. గౌరవ అతిథిగా ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త ప్రొ.కె.పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ కోడూరు అందించిన పాఠశాల వార్షిక నివేదికలో క్రీడలు, పాఠ్యాంశాలు, పాఠ్యాంశాల పోటీలలో విద్యార్థులు సాధించిన వివిధ విజయాలు వంటివి ఉన్నాయి. సినీమ్యాజిక్ థీమ్‌కు జీవం పోయడంలో అహర్నిశలు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నారాయణ మూర్తితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి పాఠశాల చేసిన ప్రయత్నాలను వారు అభినందించారు. ముఖ్య అతిథి




ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పిల్లలలో సమగ్ర అభివృద్ధి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇది తల్లిదండ్రులు, పాఠశాల ఇద్దరి మద్దతు లేకుండా సాధ్యం కాదని, దేశ భవిష్యత్తును రూపొందించడంలో ఇద్దరూ ముఖ్యమైన పాత్ర పోషిస్తారన్నారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు జాతీయ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అవార్డుకు ప్రదానం చేశారు.






# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం.

## నీటిపారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తం కుమార్.

**తెలంగాణ వీణ హైదరాబాద్**

రేషన్ కార్డుల ప్రక్రియ అర్హులైన వారికి అందరికి అందజేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గ్రామాలలో గ్రామ సభలు, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంశాలపై చర్చ జరిగింది.రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందనిసోసియా ఎకనమిక్ సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వ కార్యాలయాలలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులను గుర్తించడం జరిగింది.గత పదేళ్లుగా బి.ఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నరు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, సాచురేషన్ మోడ్ లో కార్డుల పంపిణీ చేయాలని నిర్ణయించామ న్నారు.గతంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు దొడ్డు బియ్యం ఇచ్చేవారని,మన ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వబోతున్నాం.అన్నారు26వ జనవరి నాడు రాష్ట్రంలో కొత్త కార్డుల పంపిణీ ప్రారంభం అవుతుంది. ఇది అందరికీ కార్డులు అందే వరకు కొనసాగుతుందన్నారు.గత ప్రభుత్వం రేషన్ బియ్యానికి ఏటా 7 వేలు కోట్ల రూపాయలు వ్యయం చేసే వాళ్ళు, కానీ వాళ్ళు ఇచ్చిన దొడ్డు బియ్యం ఎవరు తినకపోయేవారన్నారు.కార్డుల నుంచి వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులు బయట అమ్ముకునేవారని.కానీ మనం ఇచ్చే బియ్యం ప్రతి ఒక్కరు తినే విదంగా ఉన్నాయన్నారు.మంచి బియ్యం ఇస్తున్నాం.. ఇది చాలా గొప్ప ముందడుగు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన గొప్ప ఆలోచన అందరూ అభినందించాలి. రేషన్ కార్డులు ఇప్పుడు రాని వారు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులైన వారికి అందరికి అందజేస్తాం.. గ్రామాలలో తప్పుడు




ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.ఎప్పటికప్పుడు అబద్ధాలను తిప్పికొట్టి ప్రజలకు సరైన సమాచారం అందించాలి..ప్రజలకు అర్హులకు కార్డులు అందేలా చూడల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా మనం తీసుకోవాలని ఉత్తం వివరించారు.



# నేడు అమరచింతకు ఎం.పి. డీ.కే. అరుణ రాక.

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కే.అరుణ నారాయయిపేట్ నియోజక వర్గంలోని మరికల్ మండలం, మక్తల్ నియోజకవర్గం లోని అమరచింత,ఆత్మకూరు మునిసిపాలిటీలలో వివిధ కార్యక్రమాలలో గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు పాల్గొనడానికి విచేయుచున్న శుభసందర్భాన ఆయా మండలాల పరిధిలోని బీజేపీ పదాధికారులు, నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు బీజేపీ పార్టీ నాయకులు, అభిమానులు, బీజేపీ కుటుంబ సభ్యులు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని బిజేపీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్,మాజీ ఎంపిటిసి మెర్వ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.



# కేరళలో భారీగా స్పిరిట్ స్వాధీనం

## ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తిరువనంతపురం,జనవరి22(తెలంగాణ వీణ):**

కేరళ మలప్పురంలోని కోలప్పురంలో భారీగా స్పిరిట్ పట్టుకున్నారు. 20,000 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పాలక్కాడ్ జిల్లా పోలీసు చీఫ్ డ్యాన్స్ స్క్వాడ్, తిరురంగడి పోలీసులు సంయుక్తంగా స్పిరిట్‌ను అరెస్టు చేసినట్లు సమాచారం. కర్ణాటక నుండి ఎర్నాకుళం వరకు స్పిరిట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాలక్కాడ్ నుండి ఒక పోలీసు బృందం లారీని వెంబడించి, స్పిరిట్‌ను కోలప్పురం వద్ద స్వాధీనం చేసుకున్నారు. స్పిరిట్‌ను డబ్బాల్లో తరలిస్తున్నారు. స్పిరిట్ పై చెత్త సంచులు, టార్పాలిన్‌తో కప్పబడి ఉంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని మీనాక్షిపురంకు చెందిన మోయితీన్, పొల్లాచ్చికి చెందిన అన్వళకన్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

# ఆర్జీకర్ కేసులో అందరి వాదనలు వింటాం

## బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సిల్దా కోర్టు వెల్లడి

## కేసును సోమవారానికి వాయిదా

**కోల్‌కతా,జనవరి22(తెలంగాణ వీణ):**

ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది.కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

## హాజరైన జలవనరుల అభివృద్ధి మాజీ ఛైర్మన్ ప్రకాశ్

**హైదరాబాద్,జనవరి22(తెలంగాణ వీణ):**

కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్‌ను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అఫిడవిట్ సమర్పించినట్లు వి.ప్రకాశ్ తెలిపారు. ఎవరి మద్దతూ అవసరం లేదని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు బదులిచ్చారు. రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పని చేస్తామని చెప్పారు. తమ ముందు ఎవరూ రాజకీయ ఉపన్యాసాలు చేయవద్దన్నారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు ప్రకాశ్ తెలిపారు. స్థిరీకరణకూ ఎక్కువ నీరు అవసరం కాబట్టి చేపట్టారన్నారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా అని కమిషన్ ప్రశ్నించింది. విశ్రాంత ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ప్రకాశ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫారసును ప్రభుత్వం గౌరవించిందని చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకునే కాళేశ్వరం నిర్మించారన్నారు.

# యూజీసీ షాకింగ్ నిర్ణయం

## ప్రజ్ఞాన్ యూనివర్సిటీని తొలగిస్తున్నట్లు ప్రకటన

**జార్ఖండ్,జనవరి22(తెలంగాణ వీణ):**

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్‌లోని ప్రజ్ఞాన్ యూనివర్సిటీని యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సీల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. యూజీసీ యాక్ట్ 1956 సెక్షన్ 2(0) ప్రకారం ఈ మేరకు ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ పేరును తొలగించినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జార?ండ్ ప్రభుత్వం యూనివర్సిటీ స్థాపన చట్టాన్ని రద్దు చేయడంతోపాటు పలు నిబంధనలను పాటించని కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జార్ఖండ్‌కు చెందిన డైరెక్టరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ గతేడాది మార్చిలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. జార?ండ్ ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ చట్టం 2016 ప్రకారం ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ స్థాపించబడింది. 2016 ఆగస్టు 3న యూజీసీ జాబితాలో చేరింది. అయితే ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యాక్ట్ 2016'ని 2024లో ఆ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ రిజల్యూషన్ ప్రకారం, ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ 2016 సంవత్సరంలో స్థాపించిన తర్వాత కూడా ఉనికిలోకి రాలేదు. అక్కడ బోధన జరుగుతున్నట్లు ఎలాంటి ఆధారాలు యూజీసీకి సమర్పించలేదు. పైగా యూజీసీ పంపిన టెలిఫోన్ కాల్‌లు, ఇమెయిల్‌లకు యూనివర్సిటీ స్పందించలేదు. ఈ క్రమంలో జార?ండ్ ప్రభుత్వ హయ్యర్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ మార్చి 20, 2024న జార?ండ్ గెజిట్‌లో.. ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యాక్ట్, 2016ను రద్దు చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. 2016లో విశ్వవిద్యాలయం ప్రారంభమైనప్పటి నుంచి విద్యా కార్యకలాపాలను ప్రారంభించడంలో విఫలమైందని తీర్మానంలో హైలైట్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జార్ఖండ్ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం గుర్తింపు పొందిన యూనివర్సిటీల జాబితా నుంచి యూజీసీ అధికారికంగా ప్రజ్ఞాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని తొలగించింది.

# ఆకాశంలో అద్భుతం

## ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

**న్యూఢిల్లీ,జనవరి22(తెలంగాణ వీణ):**

ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది. సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు. ఈ ఖగోళ దృశ్యం మంగళవారం రాత్రి ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం అయిన 45 నిమిషాల తర్వాత ఈ అద్భుతం కనిపించింది. ఈ కలయిక దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. కొన్ని వారాల పాటు ఈ అరుదైన గ్రహాల అమరిక కనిపించనుంది. రోజూ చీకటి పడిన తర్వాత నైరుతి దిక్కున శుక్రుడు, శని గ్రహాలను రెండు గంటల పాటు చూడొచ్చని, బృహస్పతి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది, తూర్పున అంగారక గ్రహం కనిపిస్తుందని నాసా తెలిపింది. భారత్‌లో ప్రతి నగరం నుంచి ఈ గ్రహాల కవాతును చూసే అవకాశం ఉంటుంది.

# జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

## ట్రంప్ నిర్ణయంపై పలు రాష్ట్రాలు వ్యతిరేకం

## ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రాష్ట్రాలు

వాషింగ్టన్,జనవరి22(తెలంగాణ వీణ):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఇందులో పౌరసత్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టినవారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే.. సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

# సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడి నేరాలు

## రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ క్షమాభిక్ష-ట్రంప్ మరో దుందుడుకు నిర్ణయం

వాషింగ్టన్,జనవరి22(తెలంగాణ వీణ):

అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్ వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేస్తున్నారు. అలాగే పలు కేసుల్లో దోషులను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ ను క్షమించారు. ఇంటర్నెట్ వేదికగా విస్తృతస్థాయిలో నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్న అభియోగాలపై అమెరికా న్యాయస్థానం రాస్ విలియంకు 2015లో జీవితఖైదు విధించింది. సిల్క్‌రోడ్ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసి.. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కంప్యూటర్ హ్యాకింగ్‌కు పాల్పడ్డారని విలియంపై అభియోగాలు నమోదుకాగా.. 2013లో ఎఫ్‌బీఐ ఆ వెబ్‌సైట్‌ను మూసివేసింది. 'అతడొక డ్రగ్ డీలర్. ప్రజల వ్యసనాల నుంచి లబ్ధిపొందాడు. ఆరుగురు ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు' అని జీవితఖైదు శిక్ష వేసిన సందర్భంగా మాన్‌హటన్ అటార్నీ పేర్కొన్నారు. కాగా.. తాను అధికారంలోకి వస్తే రాస్ విలియంకు క్షమాభిక్ష పెడతానని గత మే నెలలో ట్రంప్ హామీ ఇచ్చారు. అతడు ఇప్పటికే 11 సంవత్సరాల శిక్ష అనుభవించాడని వ్యాఖ్యానించారు. అతడికి విధించిన శిక్ష హాస్యాస్పదమంటూ తాజాగా అభివర్ణించారు. చర్చిలు, పాఠశాలల్లో అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే గత నిబంధనను తాజాగా ట్రంప్ (ఉసబీపూ) ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది. ఈ తొలగింపు వల్ల ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అరెస్టులను వేగవంతం చేసేందుకు అనుమతి లభించినట్లయింది. హంతకులు, రేపిస్టులను పట్టుకోవడానికి తాజా ఉత్తర్వులు దోహదపడతాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ఈ నిర్ణయాన్ని సమర్థించింది.



# డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌ల నిర్వీర్యం

## సిబ్బందికి లే ఆఫ్ ఇస్తూ తాజా ఉత్తర్వులు

వాషింగ్టన్,జనవరి22(తెలంగాణ వీణ):

అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేదానిపై ఇంకా స్పష్టత లేదు.

# హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు

## చట్టబద్ధమైన వలసలకు మస్క్, వివేక్ రామస్వామి మద్దతు

## వ్యతిరేకిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత నిక్కీ హేలీ

వాషింగ్టన్,జనవరి22(తెలంగాణ వీణ):

హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్ధవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చేందుకు హెచ్1బీ వీసా ఉపయోగ పడుతోందని ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ భిన్నమైన వాదనను వినిపించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన సమయంలో నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారు. సాంకేతిక రంగాన్ని బలోపేతం చేయాలని భావిస్తే ముందు విద్యారంగంపై దృష్టిసారించాలి. అంతేకానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వినిపించారు.ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్-1 విద్యార్థి వీసాలను హెచ్-1బీ వీసాలుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకుంటున్నాయి. ముఖ్యంగా భారత్, చైనా దేశాలు ఈ వీసా నుంచి చాలా ప్రయోజనం పొందుతున్నాయి.

# ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య ఘర్షణ

## ఒకరిపై కత్తితో దాడి.. అక్కడికక్కడే మృతి

హనుమకొండ,జనవరి22(తెలంగాణ వీణ):

ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య జరిగిన గొడవ చివరకు ఒక ఆటో డ్రైవర్ ప్రాణం తీసింది. పట్టపగలే జరిగిన ఈ సంఘటన హనుమకొండలో చోటుచేసుకుంది. ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య తలెత్తిన వివాదం కత్తి దాడికి దారితీసింది. ఈ క్రమంలో కత్తిపోట్లకు గురై తీవ్ర రక్తస్రావంతో ఓ ఆటో డ్రైవర్ నడిరోడ్డుపైనే దారుణహత్యకు గురయ్యాడు. హనుమకొండ పోలిస్ డివిజన్ సుబేదారి పీఎస్ పరిధిలో ఉన్న డీమార్ట్ ఎదురుగా ఘటన జరిగింది. ఆటో స్టాండ్ పక్కన ఇద్దరు ఆటో డ్రైవర్లు గొడవ పడుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. మడికొండకు చెందిన రాజ్ కుమార్‌పై మరో ఆటోడ్రైవర్ కత్తితో దాడి చేస్తుండగా.. విడిపించేందుకు ఓ వ్యక్తి తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పట్టపగలే నడిరోడ్డుపై హత్యకు గురైన వ్యక్తిని ఆటోడ్రైవర్ రాజ్‌కుమార్‌గా పోలీసులు గుర్తించారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న సుబేదారి పీఎస్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

## యాదాద్రిగిరి ప్రదక్షిణలో పాల్గొన్న కవిత


యాదాద్రి,జనవరి22(తెలంగాణ వీణ):

కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసిని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేథావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని..ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట అని కవిత అన్నారు. కేసీఆర్ రూ.1200 కోట్లను పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదాద్రి అభివృద్ధి జరగాలన్నారు. లక్ష్మీనరసింహ స్వామి పుష్కరిణిని విరజానది పుష్కరిణిగా భావిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని కోరారు. మెట్ల ద్వారా స్వామివారి దర్శనం చేసుకుంటే గిరి ప్రదక్షిణం పూర్తవుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.





GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



# చాహల్‌ను ఎందుకు పక్కన పెట్టారు?

## భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆగ్రహం

భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా బీసీసీఐ మేనేజ్?మెంట్?పై గంభీర మైన ఆరోపణలు చేశాడు. 2025 ఛాంపి యన్స్? ట్రోఫీ జట్టులో మిస్టరీ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్?కు చోటు దక్కకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గతంలో అతడు మంచి ప్రదర్శనే చేసినా మేనేజ్?మెంట్ చాహల్?ను ఎందుకు పక్కన పెట్టిందో అర్థం అవ్వడం లేదని పేర్కొన్నాడు. బీసీసీఐ అతడి కెరీర్?ను క్లోజ్ చేసిందని అన్నాడు. ఈ మేరకు ఆకాశ్ తన యూట్యూబ్ ఛానెల్?లో తాజాగా వ్యాఖ్యానించాడు. 'యుజ్వేంద్ర చాహల్ కెరీర్ దాదాపు ముగిసిపోయింది. బీసీసీఐ అతడి ఫైల్‌ను క్లోజ్ చేసింది. అయితే ఇలా ఎందుకు జరిగిందనేది అర్థం చేసుకోవడం కూడా కష్టమే. 2023 జనవరిలో చాహల్? ఆఖరిసారిగా వన్డే మ్యాచ్ ఆడాడు. అప్పుడు అతడి గణాంకాలు ఆకట్టుకునేలాగే ఉన్నాయి. నిలకడగా వికెట్లు తీస్తూనే ఉన్నాడు. అయినా జట్టు నుంచి తప్పించారు. అతడు టీమ్?కు దూరమై ఇప్పటికి దాదాపు రెండేళ్లవుతోంది. కానీ, అప్పట్నుంచి అతడికి అవకాశాలు మాత్రం ఇవ్వలేదు' అని ఆకాశ్ పేర్కొన్నాడు. కాగా, 2016లో చాహల్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 72 వన్డేల్లో 121, టీ20ల్లో 96 వికెట్లు పడగొట్టాడు. 2025 ఐపీఎల్? మెగా వేలంలో మాత్రం చాహల్ భారీ ధరకు అమ్ముడయ్యాడు. ఈ లెగ్ స్పిన్నర్?ను పంజాబ్ కింగ్స్? రూ.18 కోట్ల భారీ మొత్తానికి వేలంలో దక్కించు కుంది. 2013లో ఐపీఎల్? లోకి ఎంట్రీ ఇచ్చిన చాహల్ ముంబయి ఇండి యన్స్, రాయల్ ఛాలెండర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 160 మ్యాచ్?ల్లో చాహల్ 205 వికెట్లు పడగొట్టాడు.



# కపిల్ దేవ్ రికార్డ్‌పై కన్నేసిన షమీ!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీని అరుదైన ఘనత ఊరిస్తోంది. గాయంతో గత 15 నెలలుగా ఆటకు దూరంగా ఉన్న షమీ.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికాసేపట్లో(బుధవారం) ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో షమీ 2 వికెట్లు పడగొడితే అంతర్జాతీయ క్రికెట్‌లో 450 వికెట్ల మైలురాయి అందుకోనున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో పేసర్ కపిల్ దేవ్ సరసన షమీ నిలవనున్నాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్(687), జహీర్ ఖాన్(597), జవగల్ శ్రీనాథ్(551) మహమ్మద్ షమీ కన్నా ముందున్నారు. ఓవరాల్‌గా అనిల్ కుంబ్లే 401 మ్యాచ్‌ల్లో 953 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా.. రవిచంద్రన్ అశ్విన్ 287 మ్యాచ్‌ల్లో 765 వికెట్లతో రెండో స్థానంలో నిలిచాడు. హర్భజన్ సింగ్ 365 మ్యాచ్‌ల్లో 707 వికెట్లు, కపిల్ దేవ్ 356 మ్యాచ్‌ల్లో 687 వికెట్లు, రవీంద్ర జడేజా 351 మ్యాచ్‌ల్లో 597 వికెట్లు, జహీర్ ఖాన్ 351 మ్యాచ్‌ల్లో 597 వికెట్లతో, జవగళ్ శ్రీనాథ్ 296 మ్యాచ్‌ల్లో 551 వికెట్లు తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన మహమ్మద్ షమీ 4.12 ఎకానమీతో 448 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20లో రెండు వికెట్లు తీస్తే షమీ 450 వికెట్ల మైలురాయిని అందుకోనున్నాడు. చీలమండ, మొకాలి గాయాలతో షమీ గత 15 నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో చివరిసారిగా అతను టీమిండియా తరఫున ఆడాడు. గాయం నుంచి కోలుకోవడానికి చాలా కష్టపడ్డానని షమీ తెలిపాడు. "బౌలింగ్ చేయడం, కారు డ్రైవింగ్ చేయడం లేదా గాలి పటం ఎగరేయడం.. ఏదైనా సరే చేయాలంటే ముందు మానసికంగా బలంగా ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి. అప్పుడే మనం ఏ పైనా చేయగలం. పరుగులు చేస్తూ, వికెట్లు తీసే సమయంలో ప్రతిఒక్కరూ మన చుట్టే ఉంటారు. కానీ అసలైన పరీక్ష అది కాదు. కష్ట సమయాల్లో మనతో ఎవరు ఉంటారనేది తెలుసు కోగలగాలి. దాదాపు ఏడాది కాలం పాటు నేను అదే చూశా. చాలా కష్టపడ్డాను. భయంగానే పరిగెత్తాను. ఇప్పుడు ఆ స్టేజ్ దాటేశాను. కఠినంగా శ్రమిస్తేనే.. ఫలితాలు గొప్పగా ఉంటాయి." అని షమీ అన్నాడు.



# విదేశాల్లో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఎంతో అవసరం

## ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్

గత మ్యాచ్‌ల ఫలితాల దృష్టిలో ఉంచుకుని టీమ్‌ఇండియాను మెరుగుపరిచేందుకు బీసీసీఐ తాజాగా నయా రూల్స్?ను తీసుకొచ్చింది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వాటిని త్వరలోనే అమలు చేసేందుకు సిద్ధమైంది. 10 పాయింట్లతో కూడిన రూల్స్ పట్టికను సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లకు బీసీసీఐ పంపించింది. వాటిని బ్రేక్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్లో తప్పనిసరిగా ఆడటం ఈ కొత్త రూల్స్‌లో మెయిన్?ది కాగా, విదేశాల్లో పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట ఫ్యామిలీ మెంబర్స్ రావడంపై లిమిట్స్ పెట్టడం మరో రూల్?. లాంగ్ టూర్?లో వైఫ్, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చుని, చిన్న సిరీస్?లో మాత్రం కేవలం వారం రోజులు మాత్రమే వారు ఉండేందుకు పర్మిషన్ ఉంటుంది. అయితే కుటుంబ సభ్యుల ప్రయాణం గురించి సెక్రటరీతో మాట్లాడాలని, ప్లేయర్లు తనను అడుగుతున్నారంటూ కెప్టెన్ రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ప్రకటన సందర్భంగా అన్నాడు. ఇక ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జనవరి 22న ఈడెన్ గార్డెన్స్ (కోల్‌కతా)లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ క్రమెలో టీ20, వన్డే సిరీస్ కోసం భారత్?కు వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ బీసీసీఐ



తీసుకొచ్చిన కొత్త రూల్స్?పై స్పందించాడు. అంతర్జాతీయ పర్యటనల సమయంలో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఉండటం ఎంతో ఇంపార్టెంట్? అని పేర్కొన్నాడు. "ఇది (క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యులు రావడం) ఎంతో ముఖ్యమైన విషయమని నేను భావిస్తున్నాను. మనం ఇప్పుడు మోడ్రన్? వరల్డ్?లో జీవిస్తున్నాం. విదేశీ పర్యటనల్లో క్రికెటర్లు తమ ఫ్యామిలీలతో కలిసి ట్రావెల్? చేస్తే బాగుంటుంది. ఫ్యామిలీతో కలిసి ఆ సమయాన్ని మనం ఆస్వాదించాలి. ఎందుకంటే ఎన్నో సార్లు ప్లేయర్లు తీరిక లేని షెడ్యూల్‌తో ఎక్కువ కాలం ఇంటికి దూరంగా ఉంటారు. ఇది (కుటుంబ సభ్యులు వెంట రావడం) అనేది క్రికెట్‌పై ఎక్కువ ఎఫెక్ట్ చూపిస్తుందని నేనైతే అస్సలు అనుకోను. దీని గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. నా అభిప్రాయం ప్రకారం ప్లేయర్లు ఇంటికి దూరంగా ఉన్నామనే ఫీలింగ్ కలగకుండా ఉండాలంటే వారి వెంట ఫ్యామిలీ రావటం చాలా ముఖ్యం. ఇది వారిని ఎమోషనల్‌గా, మానసికంగా బలంగా ఉంచుతుందని నా భావన" అని బట్లర్ పేర్కొన్నాడు.

# ర్యాంకింగ్స్‌లో బుమ్రా హవా

## అగ్రస్థానంలో టీమిండియా స్టార్ పేసర్

### ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్ ను విడుదల

ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్ ను విడుదల చేసింది. ఇందులో టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన హవాను కొనసాగించాడు. 908 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. రీసెంట్ గా జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బుమ్రా.. ఆ సమయంలోనే 907 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆ సిరీస్ లో 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గానూ నిలిచాడు. ఇప్పుడు మరో పాయింట్ మెరుగుపరుచుకుని.. కెరీర్ బెస్ట్ పాయింట్స్ మార్క్ ను టచ్ చేశాడు. బుమ్రా తర్వాతి స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్(841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ(837) ఉన్నారు. ఇక పాకిస్థాన్ నోమన్ అలీ.. వెస్టిండీస్ పై తొలి టెస్ట్ లో ఆరు వికెట్ల ప్రదర్శన చేసి 761 పాయింట్లతో టాప్10లోకి దూసుకెళ్లాడు. ఆల్ రౌండ్ ర్యాంకింగ్స్ లో జడేజా కూడా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. 400 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అతడు నామమాత్రంగా ఆడాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన జడేజా .. 27 యావరేజ్ తో 135 పరుగులు సాధించాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా మార్కో జాన్సన్ (294), బంగ్లాదేశ్ మెహ్దీ హాసన్(263) ఉన్నారు. ఇక బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో రోహిత్ శర్మ ఒక స్థానం దిగజారి కిందకు పడిపోయాడు.?43వ ర్యాంక్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ ఆస్ట్రేలియా సిరీస్ లో తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు.

# టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే షమీని ఆడించడం లేదు

## టీమిండియా టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో కోల్‌కతా వేదికగా జరుగు తున్న తొలి టీ20లో టీమిండియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తేమ ప్రభావం ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. వికెట్ కాస్త స్టిక్కీగా కనిపిస్తోంది. డ్యూ ప్రభావం కూడా ఉండనుంది. మ్యాచ్ చివర్లో తేమ ఎక్కువగా కురవనుంది. కుర్రాళ్లంతా ఈ సిరీస్ కోసం సిద్ధంగా ఉన్నారు. అద్భుతంగా సన్నదమయ్యారు. ఇరు జట్ల మధ్య తీవ్ర పోటీ ఉండనుంది. తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది. అయితే మేం మా బలాలను నమ్ముకొని బరిలోకి దిగుతున్నాం. మహమ్మద్ షమీ, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణాలు ఈ మ్యాచ్ ఆడటం లేదు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ సవాల్‌ను స్వీకరిస్తున్నామని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అన్నాడు. 'ఈ వికెట్ చూడటానికి బాగుంది. ఇది ఓ అద్భుతమైన మ్యాచ్‌గా నిలుస్తుందని నేను కచ్చితంగా చెప్పగలను. తేమ ప్రభావం చూపనుంది. ఇదో గొప్ప మైదానం. ఈ మైదానంలో భారత్‌తో ఆడటాన్ని గౌరవంగా భావిస్తున్నాం. ప్రతీ ఒక్కరు మంచి టచ్‌లో ఉన్నారు. మెక్‌కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతనికి ఎంతో అనుభవం ఉంది. ఈ సిరీస్‌లో మాకు సవాళ్లు ఎదురవ్వనున్నాయి. ఇరు జట్లలో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. సకీబ్ మహమూద్, బ్రైడన్ కార్స్, జామీ స్మిత్, రెహాన్ అహ్మద్‌లు ఆడటం లేదు.'అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు.

**తుది జట్లు:** ఇంగ్లండ్: బెన్ డక్కెట్, ఫిలిప్ సాల్ట్(కీపర్), జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జాకోబ్ బెతెల్, జామీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్. భారత్: అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తీ.




తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
23 గురువారం జనవరి 2025




# వీల్‌చైర్‌పై రష్మిక

## త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.







# రెండోరోజూ కొనసాగుతున్న ఐటీ సోదాలు

## సుకుమార్ ఇంటితోపాటు

## కార్యాలయాల్లోనూ సోదాలు

హైదరాబాద్‌లో రెండో రోజూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. తాజాగా పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంటితోపాటు ఆఫీసులో కూడా తనిఖీలు చేపట్టారు. పుష్ప 2 సినిమాకు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్, ఆదాయ వనరులు తదితర డాక్యుమెంట్లను పరిశీలించారు. పుష్ప 2కు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్.. ఇందుకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఐటీ అధికారులు ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచే హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర విషయాలపై దిల్ రాజును ప్రశ్నించగా.. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



# పోక్సో కేసులో నటుడు పరారీ

పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# తమిళ యాక్టర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు


## నేనిక్కడ పనిచేయకపోవచ్చు : గౌతమ్ వాసుదేవ్ మీనన్

తెలుగు, తమిళం, మలయాళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని సెలబ్రిటీ గౌతమ్ వాసుదేవ్ మీనన్. యాక్టర్‌గా, స్క్రీన్ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మలయాళ చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు గౌతమ్ మీనన్. నిజం చెప్పాలంటే సినిమాలకు భారీ బడ్జెట్ అవసరం లేదు. మంచి కంటెంట్ అనేది పరిగణలోకి వస్తుంది. రూ.100 కోట్ల సినిమాలు తెరకెక్కించేందుకు బదులు రూ.10 కోట్ల బడ్జెట్‌తో పది సినిమాలు నిర్మించడంపై ఫోకస్ పెట్టాలన్నాడు. చాలా మంది తమిళ యాక్టర్లు స్క్రిప్ట్‌తో సంబంధం లేకుండా హై బడ్జెట్ సినిమాలపై పనిచేసేందుకు ఇష్టపడుతుంటారన్నాడు గౌతమ్ మీనన్. నాకొక అవకాశం ఇస్తే.. కథలతో మొదలు.. ప్రతీ విషయాన్ని మాలీవుడ్‌కు తీసుకొస్తా. ఆ కథల్లో సగానికిపైగా సినిమాలు తమిళంలో తెరకెక్కించబడవు. ఒక సినిమా మలయాళంలో సక్సెస్ అయితే దాన్ని కోలీవుడ్‌లో రీమేక్ చేస్తారు. కానీ తమిళ యాక్టర్లు మాత్రం అలాంటి ఒరిజినల్ స్క్రిప్ట్‌ను చేసేందుకు ఎప్పుడూ ఒకే చెప్పరు. ఈ ప్రకటన తర్వాత నేను తమిళ సినిమాల్లో పనిచేయలేకపోవచ్చంటూ కోలీవుడ్‌లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పుకొచ్చాడు గౌతమ్ మీనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# వీరధీర సూరన్‌లో విక్రమ్ బిజీబిజీ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written